# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 30 నవంబరు, 2024 | పేజీలు : 4


## మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**ప్రజాపక్షం/డిండి:** దేవరకొండ నియోజకవర్గ ఎంఎల్ఏగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నేనావత్ బాలునాయక్‌కు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిండి కాంగ్రెస్ మండల నాయకులు, మత్స్యశాఖ డిండి ప్రాజెక్టు చైర్మన్ మేకల కాశన్న కాంగ్రెస్ అధిష్టానం, సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ వెనుకబడిన, మారుమూల గిరిజన ప్రాంతమై న దేవరకొండ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథం లో నడిపించే నాయకుడిగా, అపార రాజకీయ అనుభవం పార్టీని, కార్యకర్తలను రెండు కళ్లలా భావించి నిరంతరం ప్రజా సేవలో సాగుతున్న ఎంఎల్ఏ బాలునాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు.

## చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన డాక్టర్ రియాజ్‌ను కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా నాయకులు బుర్రి బాలచందర్ గౌడ్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాలచందర గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

# నియోజకవర్గ రహదారులకు మహర్దశ

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులకు మహర్దశ రానుంది. శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు.నేరేడుచర్లలో రూ.56కోట్లతో ఆర్‌అండ్‌బి, బీటీ రోడ్లకు,రూ.19.55 కోట్లతో పంచాయతీరాజ్ రహదారులకు, మున్సిపాలిటి పరిధిలో అమృత్ పథకం కింద మంచినీటి సరఫరా పథకానికి రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు రూ.30కోట్లతో నిర్మించతలపెట్టిన రహదారికి శంకుస్థాపన చేసినంతరం రూ.26కోట్లతో నేరేడుచర్ల దూపాడ్ రహదారికి శంకుస్థాపన చేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలో రూ.11 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. రూ.2.45 కోట్లతో నిర్మించతలపెట్టిన బూర్గులతండా సోమప్ప దేవాలయం రహదారికి శంకుస్థాపన చేయడంతో పాటు రూ.3.64 కోట్లతో దాచారం చిల్లేపల్లి రహదారికి, రూ.2.3 కోట్లతో కల్లూరు లాల్ లక్ష్మీ పురం(మేడారం బ్రిడ్జి), రూ.50లక్షలతో రోళ్లవారిగూడెం కోటయ్యగూడెం రహదారికి, రూ.2.1 కోటితో నేరేడుచర్ల కోదండరామాపురం రహదారులకు మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన చేశారు. అలాగే రూ.2.75 కోట్లతో బక్కయ్యగూడెం గడ్డిపల్లి రహదారికి, రూ.2.8 కోట్లతో నేరేడుచర్ల బట్టువానికుంట చింతకుంట రహదారికి, రూ.1.07 కోట్లతో మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల మీదుగా జాన్‌పహడ్ రహదారినికి,రూ.70 లక్షలతో దాచారం




ఎన్నెస్పీ కాల్వ నుండి శ్రీరాంనగర్ రహదారి పనులకు మంత్రి ఉత్తమ్ శంకుస్థాపనలు చేశారు.

**పంచాయతీరాజ్ ఎన్నిలకు సిద్ధం కండి**

**ప్రజాపక్షం/పాలకవీడు:** పంచాయతీరాజ్ ఎన్నిలకు స్థానిక నాయకులు సిద్ధం కావాలని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకవీడు మండల పర్యటనలో భాగంగా మండలంలోని అలింగాపురం గరిడేపల్లి వరకు రూ.30 కోట్లతో నిర్మించనున్న రహదారుల కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని, 15 రోజుల్లో రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.



## ప్రెస్‌క్లబ్ శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి : గుత్తా

**ప్రజాపక్షం/ నల్లగొండ :** జర్నలిస్టు ల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ ముందుంటానని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై ప్రభుత్వం పలుమార్గాలను అన్వేషిస్తుందని.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తగిన విధంగా న్యాయ సలహాలు తీసుకొని ముందుకు పోతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిలను శాసనమండలి చైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు దోసపాటి సత్యనారాయణ, ఎం యాదగిరి, జర్నలిస్టులు మదనాచారి, తెలగమల్ల దశరథ ,సయ్యద్, రామకృష్ణ, ఉపేందర్, మల్లేష్, కంది శ్రీనివాస్, భాస్కర్, రవీందర్ రెడ్డి, అశోక్, చాంద్, రాంప్రసాద్, బజరంగ్ ప్రసాద్, ఉయ్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన కొడుకు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** కొడుకు కులాంతర వివాహం చేసుకున్నడనే నెపంతో కుటుంబ సభ్యులను హింసిస్తున్న కసాయి తండ్రిని కొడుకే కడతేర్చిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నెమ్మని గ్రామానికి చెందిన బక్కతట్ల లింగయ్య కుమారుడైన బక్కతట్ల మల్లేష్ కులాంతర వివాహం చేసుకున్నందుకు గాను తన తండ్రి ఓర్వకపోవడం, తరచూ తన తల్లిని వేధించుచూ, అదేవిధంగా మృతుడు తాను పత్తి అమ్మగా వచ్చిన డబ్బులు తనకి ఇవ్వకుండా తానే ఇష్టం వచ్చినట్టుగా వాడుకుంటున్నాడని ఎలాగైనా అతన్ని చంపాలని ఉద్దేశంతో తన తండ్రి తన వ్యవసాయ భూమి నెమ్మాని గ్రామ శివారులో గల పత్తి చేనులో ఉండగా వైర్‌తో గొంతుకు గట్టిగా గుంజి ఊపి రాడకుండా చేసి చంపినట్లుగా పోలీస్‌లు తెలిపారు. నార్కట్ పల్లి సిఐ కె నాగరాజు పర్యవేక్షణలో మృతుని తండ్రి బక్కతట్ల రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.



## విద్యార్థులకు మాడిన అన్నం

### ఏజెన్సీ నిర్వాహకులపై ఎమ్మెల్యే ఆగ్రహం

### నాసిరకంగా అన్నం, కూర, సాంబార్, పెరుగు



**ప్రజాపక్షం /మునుగోడు :** మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల వసతి గృహాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు విద్యార్థినుల కోసం వండిన అన్నాన్ని, కూరలను, సాంబారు, పెరుగును స్వయంగా రుచి చూసి పరిశీలించారు. అన్నం మాడిపోవడంతో వంట తయారీ ఏజెన్సీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు పాలు, పెరుగు ఎక్కడి నుండి వస్తున్నాయని పెరుగు ఇంత పుల్లగా ఎలా ఉంటుందని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలు, కాస్మటిక్ చార్జీలు పెంచిందని, పెంచిన తర్వాత కూడా భోజనం నాసిరకంగా ఉంటే ఊరుకోమని హెచ్చరించారు. హాస్టల్లో స్వయంగా అన్నం కూరలు విద్యార్థినులకు వడ్డించి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థులకు అందించే భోజనంతో బిజినెస్ చేయకూడదని ఏజెన్సీ నిర్వాహకులను మందలించారు ఆయన వెంట ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తాసిల్దార్ నరేందర్, ఎంపీడీవో భాస్కర్ ఉన్నారు.

## మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామ పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఇటీవల నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సెలర్ నిర్ణయాల పట్ల విద్యార్థులు వ్యతిరేకిస్తూ ఆర్ట్స్ కాలేజీలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు.యూనివర్సిటీలో ఉన్నటువంటి విద్యార్థులపై నియంత్రించే పద్ధతిలో వీసీ కి వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వడంతో, రిజిస్ట్రార్ తో వాగ్వాదానికి దిగిన విద్యార్థులు రిజిస్టర్ విద్యార్థులతో మాట్లాడి నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని జిల్లా మంత్రి చొరవ తీసుకొని విద్యార్థులు సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యారిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం /నిడమనూరు:** నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, మైనార్టీ గురుకుల పాఠశాలను శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేసి వంటలను పరిశీలించారు, ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అపరిశుభ్రత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయా పాఠశాలలో వసతి గృహం, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను స్టోర్ రూమ్ లో కూరగాయల నిల్వలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఫుడ్ మెయింటెనెన్స్ లీడర్ ను అడిగి తెలుసుకున్నారు. బియ్యంలో పురుగులు వస్తే తిరిగి పంపించాలన్నారు. అనంతరం నిడమనూరు మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు, చివరి దాన్నే అప్పగింత వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఆమె రైతులకు సూచించారు. ఆమె వెంట తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, ఆయా పాఠశాలలో సిబ్బంది ఐకెపి సిబ్బంది ఉన్నారు.



## మద్దతు ధర పొందండి

**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతులు నాణ్యమైన ధాన్యంను తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని అనంతగిరి మండల తహసిల్దార్ హీమబిందు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని సాంబమసూర రైతుల ధాన్యాన్ని పరిశీలించి ఆమె మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టి, తూరపాల పోసి ధాన్యం విక్రయించాలని అన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి యేసు, ఎఇవో అన్వేష్, అమీనాబాద్ వివోఎ శైలజ, ఇరుగు భారతమ్మ, వేముల పుల్లయ్య, సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ పరికరాలు అందజేత



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని బోయినపల్లి, తిమ్మాపూర్ పాఠశాలల్లో స్ట్రీట్ కాస్ St Ann's అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోయిన్‌పిల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాల తయారీ కోసం గ్యాస్ సిలిండర్ స్టవ్ అందజేశారు. అనంతరం తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ల్యాబ్ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా స్ట్రీట్ కాస్ సంస్థ వారికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీహరి నాయక్, రాము నాయక్, సైనిక్ కుమార్ ,స్ట్రీట్ కాస్ ప్రెసిడెంట్ సమియ, అమృత నబీష, నెహ్రూ, ఫాతిమా, అమూల్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరి:** ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు విద్యను ప్రోత్సహించే నిమిత్తం భువనగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు హరిప్రియ నరసింహారావు ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి విద్యార్థులకు సైకిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ బాబు, సైకిలు దాత జూలూరు కృష్ణమూర్తి, డిప్యూటీ గవర్నర్ ఎస్.నరసింహ యాదవ్, అసిస్టెంట్ గవర్నర్ వై.వెంకట్ రెడ్డి, కోశాధికారి ఇటికాల దేవేంద్ర చారి, మాజీ అసిస్టెంట్ గవర్నర్ స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్, కాలేజీ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, మాజీ అధ్యక్షులు వరుసగా పడమటి జగన్మోహన్ రెడ్డి, పి.లింగారెడ్డి, చెన్న లక్ష్మణ్, రొటీరియల్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చౌటుప్పల్ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ నెల 26న సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను పల్లె పల్లెనా వాడవాడనా ఎర్రజెండాలు ఎగరవేసి పండుగలా నిర్వహించాలని మాట్లాడారు. డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన ఘన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ అని అన్నారు. పేదలకు ఎక్కడ అన్యాయం జరిగిన కూడు, గూడు, కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది ఎర్రజెండా ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, కొండూరు వెంకటేష్, అంజయ్య, కాకి పాండు, టంగుటూరి రాములు, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, సింగపంగ బుచ్చయ్య, కుంటి పాపయ్య, కడవేరి కౌసల్య, దాసరి అంజయ్య పాల్గొన్నారు.

## గ్రామీణ బాలలు రేపటి దేశ ప్రగతిలో భాగం కావాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** గ్రామీణ బాలలు రేపటి దేశ ప్రగతిలో బాగం కావాలని ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో విభిన్న పాత్రాభినయ కళాకారులు 4 సార్లు సాదించిన పర్యావరణ వేత్త, సమాజ సేవకులు, రచయిత డా॥ పెండెం కృష్ణ కుమార్ అన్నారు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మానస విద్యా మందిర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అనేక దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్, వరల్డ్ మ్యాప్స్, గోడ గడియారం, క్లాత్ బాగ్స్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి జరిగితేనే దేశ అబివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాలల్లోని



విద్యార్థుల శారీరక ,మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడా సామాగ్రిని, దేశభక్తిని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ చైర్మన్ తీగల జయలక్ష్మి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శారద, సంపూర్ణ, వినీత, శ్రీలత, నవ్య, కావ్య, సంతోష్, శ్రీదేవి, అనీఫ్, మమత, బాల జ్యోతి, దీపిక పాల్గొన్నారు.

## 14న భువనగిరిలో టిపిఎఫ్ ద్వితీయ జిల్లా మహాసభలు



**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న భువనగిరిలో జరగబోయే టీపీఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను మండల కేంద్రంలోని భువనగిరి బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా దగా పడ్డ తెలంగాణ రచయిత తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య, ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ చింతకింది కాసిం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ ఆర్ నాగభూషణం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సామ మల్లారెడ్డి, సీనియర్ అడ్వకేట్ నాగారం అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగిర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మైలారం సత్యం, అమిద్ పాషా తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా కో కన్వీనర్ కావలి యాదయ్య, మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి, మంతిని రవి, పోలేపాక నవీన్, శ్రీశైలం పాల్గొన్నారు.

## నీటిని వదలాలని వినతి

**ప్రజాపక్షం/మోటకొండూర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం దిలావర్పూర్ చెరువు నిండడంతో అక్కడి నుండి ఇక్కుర్తి గ్రామ చెరువులోకి నీరు వదలాలని గ్రామస్తులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శుక్రవారం వారి నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి డిఈతో మాట్లాడి నీళ్ల ఇక్కుర్తి చెరువులోకి వదలాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, గ్రామశాఖ అధ్యక్షుడు మల్కాయా, పర్శరాములు, యేషయా, అబ్బులు, బిక్షాపతి, సిద్దులు, వెంకటయ్య, నర్సింహులు, నరేష్, గ్రామస్తులు నమేలే స్వామి, అంజిరెడ్డి పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో బాలికల జిల్లా పరిషత్ పాఠశాలను తహసిల్దార్ మామిడి కృష్ణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట సామగ్రి, మధ్యాహ్న భోజనం, పరిసరాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నం, పప్పు, కూరలు, గుడ్లను పరిశీలించారు. తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అని అన్నారు. మధ్యాహ్నం భోజన పథకంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులపై ఉందని అన్నారు.



## ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయన్నారు. డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహించే బహిరంగ సభకు పోలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు హాజరుకానున్నందున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాగేశ్వర్‌నాయక్, రవినాయక్, వెంకటేశ్వర్లు, వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## త్వరలో విద్యుత్ సమస్యలకు స్వస్తి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలో త్వరలో విద్యుత్ సమస్యలకు స్వస్తి జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సమస్యలను ఊట్కురి వేమన్‌రెడ్డి ఎంఎల్ఏ బాలునాయక్ దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆయన స్పందించి విద్యుత్ డిఈ విద్యాసాగర్‌తో ఫోన్‌లో మాట్లాడి విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. సుమారు రూ. 6లక్షలతో విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్‌కు అంచనా వేయించి విద్యుత్ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.



## సాయి సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఈనాడు ఆధ్వర్యంలో వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో మండల కేంద్రంలోని సాయి సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కాలుష్యం ఎలా జరుగుతుందో బొమ్మల ద్వారా చక్కగా వివరించారు. ప్రతిభ కనబరిచిన మైథిలికి ప్రథమ బహుమతి, సౌజన్యకు ద్వితియ బహుమతి, ప్రణీతలకు తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి స్వామి, డైరెక్టర్లు నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రాణి, దుర్గాశంకర్‌ప్రసాద్, కిరణ్, రమేష్, ప్రసాద్, రేఖ, షమీనా, సఫియా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయికి నారాయణగూడెం పాఠశాల విద్యార్థిని

**ప్రజాపక్షం/మునగాల:** గణిత అధ్యాపకులు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన గణిత ప్రతిభ పరీక్షను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో మండల పరిధిలోని నారాయణగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బీరవెల్లి భవితకు మొదటి బహుమతి సాధించినట్లు ఎంఇవో పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంఇవో ప్రశాంసపత్రం, షీల్డ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన భవిత జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.



## అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు రమేష్ బాబుకు ఆహ్వానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 30 నుండి నాలుగు రోజుల పాటు నిర్వహించే అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు జిల్లాకు చెందిన సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు రమేష్ బాబుకు ఆహ్వానం అందించింది. విజ్ఞాన భారతి సౌజన్యంతో పలు శాస్త్ర సాంకేతిక అంశాల ప్రదర్శనలు విక్షించటంతో పాటు, విజ్ఞాన శాస్త్ర ప్రయోగ బోధనలో వినూత్న మెలకువలను పెంచుకునేందుకు ఆహ్వానించినట్లు తెలిపారు. రమేష్ బాబుకు అరుదైన గౌరవం దక్కడంతో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సెక్టోరియల్ అధికారులు శ్రవణ్ కుమార్, జనార్ధన్, రాంబాబు, జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెల్లా ప్రసాద్, వనమాల వెంకటేశ్వర్లు, మండల విద్యార్థికారులు శ్రీనివాస్ గౌడ్, రవి అభినందించారు.

## పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

**ప్రజాపక్షం/వలిగొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బుధవారం ఉదయం మరణించారు. వారికి వలిగొండ పట్టణ శాఖ సంతాప సానుభూతిని తెలియజేస్తూ పట్టణ శాఖ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటంలో పోటు ప్రసాద్ భాగస్వామ్యం మరువలేనదన్నారు. పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ, పారుపల్లి నరసింహ, రవీందర్, సుదర్శన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు బొమ్మలరామారం విద్యార్థి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని లక్ష్మీ తండ గ్రామానికి చెందిన ధీరావత్ నక్షత్ర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బిక్య నాయక్ తెలిపారు. ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 19 స్కూల్ గేం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున పాల్గొని జిల్లా ద్వితీయ స్థానం సంపాదించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ మాసంలో ఏడవ తేదీ నుండి హర్యానాలోని బివనిలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నక్షత్ర మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తిని పెంచి కబడ్డి క్రీడను నేర్పించి జాతీయ స్థాయికి వెళ్లే విధంగా శిక్షించిన కోచ్ ప్రేమ్ చంద్ సార్‌కి ధన్యవాదాలు తెలిపారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/మునగాల:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే భోజనం విషతుల్యమై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణిస్తున్నారని, వేలాది మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ఎంతోమంది ఆసుపత్రుల పాలవుతున్నారని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యమే కారణమని బిఆర్ఎస్ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని వారు స్థానిక పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో విద్యార్థులకు అందించే రేషన్ బియ్యంలో పూర్తిగా పురుగులు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పురుగులు లేని బియ్యాన్ని సప్లై చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల బిఆర్ఎస్ నాయకులు ఎలోపి రామయ్య, చీకటి శ్రీను, నవీన్ రెడ్డి, వసంతకుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అనంతగిరి పిఎసిఎస్ చైర్మన్ దేగబాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంపూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాలను మండల కేంద్రంలో ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో రైతు రుణమాఫీతో పాటు అనేక పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతుల కళ్లలో ఆనందం చూపిస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ, శిరిష, దాసు, శేషయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, దేగ కొండయ్య, మాదాసు రాంబాబు, సత్యానంద్, అప్పారావు పాల్గొన్నారు.

## గణితంపై విద్యార్థులు పట్టు సాధించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** బాల్యం నుండే విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గణితం టాలెంట్ టెస్టును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణిత, సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో పరీక్షలను, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తుందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు గమనించి అన్నింటిలోనూ పాల్గొని ప్రతిభను కనబర్చాలని కోరారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గణితఫోరం అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి జీవని, గణీత ఉపాధ్యాయులు ధనమూర్తి, పాండురంగాచారి, ఖాజామియా, శ్రీనివాసరావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల అధికారులు



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునిత లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనాన్ని గరిష్ట పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో రామానుజన్ గణితం టాలెంట్ టెస్టును నిర్వహించినట్లు, పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకని ఆ లక్ష్యం దిశగా పయనించాలని, పాఠశాల స్థాయి నుండే మంచి ప్రతిభను కనబర్చి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరారు. మండల విద్యాధికారి రాములు నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 16 సంవత్సరాలలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆస్ట్రేలియా ప్రభుత్వం 16సంవత్సరాలలోపు పిల్లలందరికి సోషల్ మీడియాను నిషేదిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. నేటితరం పిల్లలకు పుస్తకాలను పక్కనపెట్టి సోషల్ మీడియాకు అడిక్ట్ అయి మంచి భవిష్యత్తును చేజార్చుకుంటున్నారని అన్నారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మన దేశం కూడా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై పడి తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.



## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండలంలోని యుపిఎస్ పొట్లపహాడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారం, కెజిబివి పాఠశాలలను జిల్లా విద్యాధికారి అశోక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వంట గదితో పాటు ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహారంలో నాణ్యతతో అందిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ మెను ప్రకారం రుచి, సుచికరమైన ఆహారం అందించాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల్లలో నూరశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి నకిరేకంటి రవి,ప్రధానోపాధ్యాయులు రేణుకాదేవి, లింగయ్య, ఆసియా జబీరన్, రెడ్యా నాయక్ ఉన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు పని చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ బి ఫ్రాంక్లిన్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామచంద్రాపురం, రామారం, యండ్లపల్లి, అచ్చ తండ, రత్నాపురం, సోలిపేట రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రామచంద్రాపురం సబ్ స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ 3.15ఎంవిఎ నుండి 5.0ఎంవిఎ కెపాసిటి గల వాటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటలు సాగు అవుతుండడంతో ఓవర్ లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు ఈ ట్రాన్స్ ఫార్మర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాసులు, డిఇ టిఆర్ఈ జ్యోతి కుమార్, విద్యుత్ అధికారులు ఇందిర, ఉమామహేశ్వర్ రావు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో చెన్నకేశవస్వామి

**ప్రజాపక్షం/సూర్యా పేట రూరల్:** మున్సిపాలిటిలోని పిల్లలమర్రి చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారంను పురస్కరించుకోని ఆలయ అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు 11 కెజిల తులసితో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబురెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామివారి విశేష పూజలు, అలంకరణలు జరుగుతాయన్నారు. పురాతన ఆలయాల్లో ఒకటిగా, సూర్యాపేట జిల్లాలో మొదటి ఉత్తర ముఖం ద్వారం కలిగిన లక్ష్మీ సమేతంగా ఇక్కడ చెన్నకేశవస్వామి ఉటటడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఊరురా ప్రజాపాలన విజయోత్సవాలు

**ప్రజాపక్షం/మోతె:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పేద ప్రజలకు అందుతుందని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని రావిపహాడ్, సిరికొండ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల అమలును కళాబృందంతో ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బక్కయ్య, భూలక్ష్మి, సాంస్కృతిక సారధి టీం లీడర్లు సైదులు, ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, మంజుల పాల్గొన్నారు.





## ఇంజన్ ఆయిల్ కీలక పాత్ర

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** వాహనంలో ఇంజన్ ఆయిల్ కీలక పాత్ర పోషిస్తుందని అటువంటి ఆయిల్ ను నాణ్యమైనదే వినియోగించాలని, లేనిచో ఇంజన్లో అనేక సమస్యలు తలెత్తి అవకాశాలు ఉన్నాయనితెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఏ ఏ ఖాన్ పేర్కొన్నారు, శుక్రవారం పట్టణ పరిధిలోని దుప్పలపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన అడోల్ఫ్ 7 ఇంజిన్ ఆయిల్ అవుట్ లెట్ ను ఆయ న ముఖ్య అతిది గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అడోల్ఫ్ 7 ఇంజిన్ ఆయిల్ డీలర్ సయ్యద్ అశ్రఫ్ మాట్లాడుతూ... వాహనంలో ఇంజన్ ఆయిల్ కీలక పాత్ర పోషిస్తుందని అటువంటి ఆయిల్ ను నాణ్యమైనదే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ. షరీఫ్, నసీరుద్దీన్, చంద్రశేఖర్, నగూల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మెయిన్ రోడ్డుపై గురువారం సాయంత్రం ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని గాయాలపాలైన ఆత్మకూరు మండలం కూరెళ్లకు చెందిన ముత్యాల కృష్ణ(55) శుక్రవారం సాయంత్రం హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందాడని తన భర్త ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా రోడ్డుపై నిలపడం వల్ల ప్రమాదం జరిగిందని కృష్ణ భార్య పోలీసుల ఫిర్యాదు ఇచ్చినట్లు, కేసు నమోదు చెసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూరు ఎస్ఐ పాండు తెలిపారు.

## ఎబివిపి జాతీయ కార్యవర్గంలో చోటు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఈనెల 22 నుండి 24 వరకు ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్‌లో జరిగిన ఏబివిపి జాతీయ మహాసభలకు దేశ వ్యాప్తంగా ఉన్న ఏబివిపి కార్యకర్తలు పాల్గొని పలు విద్యా రంగ సమస్యల పైన చర్చించారు. ఈ మహాసభలో దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన ఉడుతల రామకృష్ణను రెండవ సారి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించచినట్లు ఏబివిపి జాతీయ అధ్యక్షులు రాజ్‌శరన్‌సాహి తెలిపారు. కాకతీయ యూనివర్సిటిలో ఎల్ఎల్‌బి పూర్తి చేసిన రామకృష్ణ ప్రస్తుతం కరీంనగర్ కేంద్రంగా కరీంనగర్ విభాగ్ సంఘటన కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తున్నారు.

## రైతు ఖాతాల్లోకే బోనస్ జమ

**ప్రజాపక్షం/ హాలియా:** సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ని నేరుగా రైతు ఖాతాల్లోకే జమ చేస్తున్నామని డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హాలియా మార్కెట్లో ఆరబోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సన్నారకంధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ను రైతు ఖాతాల్లోకి జమ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.2.77 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట డిఎం హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యవంతమైన రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నాడని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం పట్టణంలో స్థానిక ఎంపీడీఓ ఉమేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమముకు ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే హాజరై చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 118 మంది గాను 34 లక్షల 20 వేలు రూపాయల చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలో 320 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని, వీటి నిర్మాణానికి ప్రణాళిక తయారు అవుతున్నాదని తెలిపారు. అదేవిధంగా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు యొక్క కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి శిలాఫలకం వేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షులు భరత్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సత్తయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ తరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సట్టు సత్తయ్య పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తాం




**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అందరి సహకారంతో ముందుకు సాగుతామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన పట్టణ పురపాలక సంఘం సాధారణ సమావేశం జరిగింది ఈ సందర్భంగా పలువురు వార్డు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు, అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .216 కోట్లతో పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రస్తుతం 11 వార్డులలో నడుస్తున్నాయని క్రమ పద్ధతిలో అన్ని వార్డులలో వివిధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని వెల్లడించారు. సిసి రోడ్లు వేసిన తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడితే మళ్ళీ రోడ్డు తవ్వితే పాడవుతాయని యుజిడీ పనులు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీల, కులాల మతాలకు అతీతంగా పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. అదేవిధంగా 109 కోట్లతో నల్గొండ పట్టణంలోని పలు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ వార్డులలో అభివృద్ధి పనులు చేస్తున్నారని వేరే పార్టీలు ఉన్న దగ్గర పనులు జరగడం లేదని వారు ఆరోపించడంతో కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్ల మధ్య స్వల్ప వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఈఈ రాములు, ఆయా పార్టీల ఫ్లోర్ లీడర్లు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బోనస్ ఇవ్వడం రైతులకు ఎంతో మేలు





**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు (క్వింటాకు) 500 రూపాయలు బోనస్ ఇవ్వడం రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదని శాలిగౌరారం మండల ప్యాక్స్ చైర్మన్ తాళ్లూరి మురళి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో రైతు పండుగను ప్యాక్స్ చైర్మన్ నేతృత్వంలో 28 ,29,30 తేదీలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్యాక్స్ సీఈవో నిమ్మల ఆంజనేయులు తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా, అమిస్తాపూర్ ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనా నాయక్ , సీఈఓ నిమ్మల ఆంజనేయులు, సంఘ సిబ్బంది పద్మ ,కర్నాటి శంకర్ పాల్గొన్నారు.

**రైతు శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యం: డిసిసిబి చైర్మన్**

**ప్రజాపక్షం /మునుగోడు :** రైతుల శ్రేయస్సుకోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యంతో ముందుకెళ్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతుల పండుగ మన పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు దుబ్బ గోపాల్, జిట్టగొని యాదయ్య, సింగం వెంకన్న, మేకల మల్లయ్య, మార్తమోహన్ రెడ్డి, మధురబోయిన యాదయ్య, కుతాటి బిక్షమయ్య పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ మరణం సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/మోటకొండూర్:** ఖమ్మం జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం సిపిఐకి, అతని కుటుంబానికి తీరని లోటు అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ అన్నారు. ఆయన శుక్రవారం ఖమ్మంలో పోటు ప్రసాద్ పార్థివ దేహంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ.ఇమ్రాన్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గుట్ట గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్యేతో పాల్గొన్న తుర్కపల్లి నాయకులు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన గిరిప్రదక్షిణలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్మీ నృసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజు వేలాది మంది భక్తులు ప్రజ లు గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని, భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే కొంగు బంగారంగా యాదగిరి నరసింహ స్వామి క్షేత్రం విరాజిల్లుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట భాస్కర్ రావ్, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, రుస్తాపూర్ మాజీ సర్పంచ్ మారగోని శ్రీరాం మూర్తి గౌడ్, గంధమల్ల బోల్ల నర్సింహులు, బాగమల్ల సాయి కిరణ్ గౌడ్, సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని గూడూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన లీగల్ సెల్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి శుక్రవారం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించాలని, అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా సరఫరా చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన కోరారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకొండ శ్రీనివాస్, భాషబోయిన సురేష్ ముదిరాజ్, అంకర్ల ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతోనే తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్రం సకారం అయిందని దీక్ష దివాస్ ఇంచార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. దీక్షా దివాస్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సకలజనుల సమ్మె, అహింస మార్గంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు సూబ్బూరు బిరు మల్లయ్య, తోటకూర అనురాధ, రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.